18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 2 నవంబర్ 2024 | పేజీలు 8

## వేడుకగా కేదారేశ్వర వ్రత పూజలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దీపావళిని పురస్కరించుకొని శుక్రవారం తిరుపతిలోని ఆలయాలలో వేడుకగా కేదారేశ్వర నోముల వరస పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా దేవేందర్ థియేటర్ సమీపంలోని శివాలయం లో, మంచినీళ్ల గుంట వద్ద ఉన్న శివాలయంలో, తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో, ఓల్డ్ తిరుచానూరు రోడ్డులోని అంకాలమ్మ ఆలయంలో, అన్నపూర్ణాదేవి ఆలయంలో, అవిలాల శివాలయంలో, కాలికమ్మ ఆలయంలో, నాగలమ్మ ఆలయాలతో పాటు నగరపరిధిలోని పలు ప్రాంతాలలో అమ్మ వారి ఆలయాలలో అర్చకులు నోములు వ్రత పూజలు చేపటారు. నోము వ్రత పూజ చేసేందుకు కుటుంబ సభ్యులతో సహా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆలయాల వద్ద ఉదయం ఆరు గంటల నుంచి నాలుగు గంటల వరకు సందడి నెలకొంది. ఇందులో భాగంగానే తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో అర్చకులు కేదారేశ్వర నోముల వ్రత పూజలు చేపట్టారు. ఇందులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రత పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఈఓ జయకుమార్, ఆలయాల అర్చకులు, మహిళలు పాల్గొన్నారు.




# 'ప్రైవేటు' దోపిడీ

- నాన్ క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాబోధన
- ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలు
- ఫీజు కట్టలేక కుదేలవుతున్న సామాన్యుడు
- జాలి లేని కసాయి యాజమాన్యాలు
- పట్టించుకోని విద్యా శాఖ అధికారులు
- బడుల్లోనే యూనిఫామ్స్, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు
- ఫీజులను నియత్రించాలని విద్యార్థి సంఘాల డిమాండ్..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** తమ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైన ఖర్చు చేస్తారన్న బలహీనతను నాయుడుపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యజమానులు ఆసరాగా చేసుకుంటున్నారు. ఫీజులు ఎంత పెంచినా అడిగేవారుండరని ఇష్టారీతిగా పెంచుతున్నారు. విద్యను వ్యాపారంగా మలిచి తల్లిదండ్రులను పీల్చిపిప్పిచేసి, విద్యార్థులను ర్యాంకుల పేరుతో బట్టీ పట్టించి, తరగతికో రేటు కట్టి చదువును అమ్మకపు సరుకుగా చేస్తున్న విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. ఇబ్బడి ముబ్బడిగా పాఠశాలలు పుట్టుకొస్తూ. ఆర్భాట ప్రచారాలతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు కరువయ్యాయి. ఒక్క బిడ్డ చదువుకోవాలంటే ఎల్‌కేజీ మొదలు. పదోతరగతి వరకు డొనేషన్లు, స్కూల్ ఫీజులు, పుస్తకాలు, నోట్‌బుక్స్, ప్రాజెక్టులు, బస్సు ఫీజులు ఇతర ఖర్చులతో మోత మోగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం అమ్యామ్యాలకు తలొగ్గి ఉన్నారంటే అర్థమవుతున్నట్లు పట్టణ ప్రజలు అంటున్నారు. నాయుడుపేట పట్టణంలోప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో 30 నుంచి 40శాతం ఫీజులు పెంచుతున్నారు. దీనికి తోడు విద్యార్థుల యూనిఫామ్స్, పుస్తకాలు అయా పాఠశాలలకు అనుబంధంగా కొన్నిషాపుల యజమానులతో బేరం కుదుర్చుకుంటున్నారు. తమ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా లభించవని, తాము చూపించిన దుకాణంలోనే దొరుకుతాయని విద్యా ర్థుల తల్లిదండ్రులకు చెప్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మొత్తంగా నాయుడుపేట పట్టణం వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల

మిగతా 5లో

## మహిళల దైనందిన జీవితాలలో వెలుగులు నింపటానికే దీపం-2

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహిళల దయనిందిన జీవితాలలో వెలుగులు నింపటానికి దీపం-2 పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల మండలం, దామల చెరువు పంచాయితీలో తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నాని దీపం -2 మొదటి ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌కి నాయకులు, మహిళలు, యువత అపూర్వ స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలనడుమ పూర్ణకుంభంతో అడుగడుగునహారతులు పడుతూ సభా వేదికకు అతిధులను ఆహ్వానించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా వేదిక వద్ద ప్రజల నుండి ఎమ్మెల్యే నాని వినతులు స్వీకరించారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉమ్మడి మేనిఫెస్టో "సూపర్ సిక్స్" పథకంలో పొందుపరిచిన విధంగా మహిళలకు మూడు ఎల్పిజి సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయడానికి పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం శ్రీకాకుళంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో కూడా సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు 66 వేల మంది లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అప్పుల కుంపటిని మిగిల్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ఎవరికి ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ పొందటానికి ప్రతి ఒక్కరు ఖచ్చితంగా గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఇకేవైసి చేసుకోవాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలలో విడతల వారీగా అమలు చేయడానికి పూనుకున్నదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని నిత్యం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. పాకాల మండలంలో సుమారు 16వేల 126 మంది లబ్ధిదారులకు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్




మిగతా 2లో

## దీపావళి కానుకగా జిల్లాలో దీపం పథకం-2

దీపం-2 పథకం కింద గ్యాస్‌బుక్ చేసుకొన్న లబ్ధి దారులకు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 48 గంటల్లోపు జమ

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ



8లో

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని 15 వ వార్డు బాపూజి వీధి లోని వృద్దులు, వికలాంగుల ' వితంతువు లకు 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ చేతుల మీదుగా శుక్రవారం పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒకటో తేది వస్తుంది అంటే పేదల కళ్ళలో ఆనందం కనబడుతుందని అన్నారు. తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు' ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వృద్దులకు 4 వేలు ' వికలాంగులకు 6 వేలు రూపాయిలు నా చేతుల మీదుగా పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అంతే కాకుండా సూపర్ 6 పథకాల్లో బాగంగా అర్హులు అయిన ప్రతి మహిళకు ఏడాదికి 3 ఉచిత సలండర్లు పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుదాకర్ రెడ్డి 'సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కిషోర్' శ్రీనివాసులు 'రాజసులోచనమ్మ ' ఆలీ 'వెంకటయ్య ' కార్యకర్తలు ' అభిమానులు. తదితరులు పాల్గొన్నారు.



## సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తాం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమానికి గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం దరఖాస్తు అర్హతలు ఈ డాక్యుమెంట్లు తప్పనిసరి అని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేసే దానికి సిద్ధమైందని తెలిపారు ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరైతే అర్హులు ఉంటారో సంవత్సరానికి మూడు సిలిండర్లు అందజేస్తామని తెలిపారు ప్రభుత్వంపై 2,684 కోట్లు నష్టమని తెలిపారు ఎల్పీజీ కలెక్షన్ ఉన్న ప్రతి కుటుంబానికి మూడు సిలిండర్లు ఇస్తామని తెలిపారు.




## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు నెల్లటూరు విద్యార్థులు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు మండలం నెల్లటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సాకేత్ కుమార్ గురు అర్జున్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక అయిన సంధ ర్భంగా వారిని పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు రామయ్య అభినందించారు. నవంబర్ 2వ తేదీ నుండి 3వ తేదీ వరకు దర్గామిట్ట హైస్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో కూడా వారు విజయం సాధించి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ ,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్రవాహనాలు ఢీ - ఒకరి పరిస్థితి విషమం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం గుండ్లపల్లికి చెందిన భాను ప్రకాష్, సుజాత ద్విచక్ర వాహనంపై పుంగనూరు కి వస్తుండగా చౌడేపల్లి మండలం బిల్లేరు క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న స్కూటీ ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. 108లో గణేష్ ఈశ్వరయ్య ప్రథమ చికిత్స అందించి మదనపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. భాను ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫెర్ చేశారు.

## డిఎస్పీ కార్యాలయంలో ఎంపీ మిథున్ రెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు డిఎస్పీ కార్యాలయానికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి హాజరైనారు. ఆయనవెంట మాజీ ఎంపీ రెడ్డెప్ప, పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడలతో కలిసి ఆయన డిఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఈ ఏడాది జూలై 18న అల్లర్ల కేసులో తనపై నమోదైన రెండు కేసుల్లో పూచీకత్తులు సమర్పించారు. హైకోర్టులో షరతులతో కూడిన బెయిల్ పొందిన ఆయన ఆ మేరకు శుక్రవారం పలమనేరు డీఎస్పీ ఎదుట హాజరై పూచీ కత్తులు సమర్పించి స్టేషన్ బెయిల్ పొందారు. ఎంపీ మిథున్ రెడ్డి పలమనేరుకు వస్తున్నారన్న సమాచారంతో వైసీపీ శ్రేణులు డిఎస్పీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే అనిల్, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మాజీ ఏఎంసి చైర్మన్ ప్రహల్లాద, టౌన్ కన్వీనర్ ఎస్‌కేఎస్.జాఫర్, రాజా, ముజ్జు, శ్యామ్,నరేష్, చాన్మా కమల్, కోదండ రామయ్య, రవి,హేమంత్, హైదర్, రహీమ్ ఖాన్, వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళల దైనందిన జీవితాలలో వెలుగులు నింపటానికే దీపం-2

(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ చేయడం జరిగుతున్నదని వివరించారు. సంవత్సరంలో మూడు విడతల్లో లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. శ్రీకాకుళంలోని ఇచ్చాపురం నుండి కుప్పం వరకు రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ నాడు దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కన్నరు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పైన లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టరు తెలిపారు. కొంతమంది మహిళలకు ఉచిత సిలిండర్ లను ఎమ్మెల్యేతో కలిసి జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం గ్యాస్ సరఫరా వాహనాలను జండా ఊపి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, యువత, మహిళలు, ఉచిత సిలిండర్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## చంద్రబాబు పాలనలో ప్రతినెలా పండగే... అభివృద్ధిలో గురజాల మార్క్

### టీడీపీ నాయకురాలు హేమావతి

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలకు ప్రతినెల పండుగ లాంటిదేనని అదే విధంగా చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధిలో చిత్తూరు యంగ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ అభివృద్ధి పనుల మార్క్ శాశ్వతంగా నిలిచిపోనున్నదని చిత్తూరు నగరపాలక సంస్థ 32వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఎన్. హేమావతి పేర్కొన్నారు. శుక్రవారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా



అందిస్తున్న 4000 రూపాయల పింఛన్ ను 32 వ డివిజన్ సచివాలయ వార్డ్ అడ్మిన్ సెక్రటరీ కిషోర్, షాహినూర్ సిబ్బందితో కలిసి ఉదయం 5 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ రోజు ఉదయం 5 గంటలకే ఇంటింటి వద్ద పెన్షన్ తీసుకున్న వృద్ధులు వికలాంగులు వితంతు మహిళలు చరిత్రలో ఎన్నడు లేని విధంగా సెలవులు పండుగలు అని చూడ కుండా ఇంటి వద్దకే పెన్షన్ ఇవ్వడం ఇప్పుడే చూస్తున్నామని ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడ ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందేళ్లు చల్లగా ఉండాలని అదేవిధంగా ఆయన అడుగుజాడల్లో ఆయన విజన్ అందిపుచ్చుకొని చిత్తూరు నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గంలో చిరస్థాయిగా ఆయన అభివృద్ధి మార్క్ నిలిచి పోనున్నదని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చిన తక్షణం స్పందించే చిత్తూరు శాసనసభ్యులు మిగిలిన శాసనసభ్యులకు ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. కేవలం కొద్ది నెలలలోనే చిత్తూరు ప్రజల దాహార్తి కోసం ఆయన చూపుతున్న చొరవ చేపట్టిన చర్యలు ఆమోగమన్నారు. అదేవిధంగా ఆయన ఆధ్వర్యంలో 32 వ డివిజన్లో ఉన్న సమస్యలన్నీ కూడా అనతి కాలంలోనే పరిష్కరిస్తారని తెలిపారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న సచివాలయ సిబ్బంది దృష్టికి తన దృష్టికి తీసుకు వస్తే ఆ సమస్య పరిష్కారానికి శాసనసభ్యుల సహకారంతో ఆయన ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని గంటావూరులో ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహించిన దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత సిలిండర్లను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డివో భవాని, తహసీల్దార్ ఇన్బనాథన్, కమిషనర్ రమణ రెడ్డిలతో పాటు పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, పలమనేరు పట్టణ, మండల టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా కేదార గౌరీ వ్రతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయ మండపంలో కేదారి గౌరీ దేవిని అలంకరించి విశేష పూజలు నిర్వహించరు. దీప దూప నైవేద్యాలు సమర్పించిన అనంతరం కేదారి గౌరీ వ్రతము పూజ. కేదారి గౌరీ వ్రత పూజను దేవస్థానం వేద పండితులు శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దంపతులు. డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి. సూపర్డెంట్ అండ్ సీ.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## బాధ్యత కుటుంబాన్ని ఆదుకుంటా: ఎమ్మెల్యే

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కేయం పురం పంచాయతీ చెందిన కృష్ణారెడ్డి అన్నపూర్ణమ్మ దంపతుల వారింట్లో గురువారం అర్ధరాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ఫ్రిడ్జ్, బీరువాలో ఉన్న దుస్తులు, పాస్ పుస్తకాలు నగదు రూ.1.50లక్షలు, 12 గ్రాముల బంగారు నగలు, 200 గ్రాముల వెండి కాలిపోయింది. ఈ కుటుంబాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ ఇంటికి వెళ్లి పరిశీలించి బాధ్యత కుటుంబాన్ని ఆదుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, సీఐ హనుమంతప్ప, ఎస్ఐ రాజకుమార్ కట్టి బందోబస్ ఏర్పాటు చేశారు.



## ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభించిన చల్లా బాబు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఎన్నికల హామీలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన సంవత్సరానికి 3 సిలిండర్లు పథకాన్ని టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో అర్హులైన మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ 6 హామీలలో ఒకటైన సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ, టీడీపీ నాయకులు ఇమ్రాన్ ఖాన్, అంజద్ ఖాన్, ఓబులేశ్వర్ రెడ్డి, రవినాయుడు పాల్గొన్నారు.



## మిని గురుకలంలో దీపావళి సంబరాలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ సేవాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుందం రావు (మయూరిశ్యామ్ యాదవ్) దాతృ త్వంతో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (మినీ గురుకులం)లో దీపావళి పండుగను జరుపుకున్నారు. విద్యార్థినిలచే టపాకాయలు కాల్చి పిల్లలకు మయూరి శ్యామ్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మయూరి శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ పిల్లలు అందరూ ఈ దీపావళి పండగను ఆనందంగా పండుగను జరుపుకోవాలన్నారు. మీరందరూ బాగా చదివి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌యాదవ్ సతీమణి మహేశ్వరి, ఉపాధ్యాయునులు, విద్యార్థునులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సాయం అందచేత

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం నాంచారంపేట గ్రామంలో హత్యకు గురైపన హరిప్రసాద్ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆర్థిక సాయం అందచేశారు. గత నెల 22న వైసిపి ప్రత్యర్థుల దాడిలో హరిప్రసాద్ దారుణ హత్యకు గురైన విషయం తెల్సిందే. ఎంఎల్ఏ మృతుని కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించారు. అందులో భాగంగా శుక్రవారం రాపూరు పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజి ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ నానాజితో కలసి బాధిత కుటుంబసభ్యలకు చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పట్టాభిరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కీలకమైన హామీల్లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ దీపం-2 పథకాన్ని చిట్టమూరులో స్థానిక అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. మురళీకృష్ణ భారత్‌గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మేరిగల మధుసూదన్ యాదవ్ సమక్షంలో లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఐవి ప్రసాద్, ఎంపీడీవో మనోహర్ గౌడ్,స్థానిక సర్పంచ్ మీదూరు కోటయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు గణపర్తి బాబునాయుడు, గణపర్తి గోపాల్ నాయుడు, లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.




## ప్రతి ఎకరాకు నీరు అందిస్తా

**డక్కిలి, మేజర్‌న్యూస్:** పలుగోడు వద్ద ఉన్న 4వ తెలుగు గంగ బ్రాంచి కాలువకు మరమ్మత్తులు చేయించి ప్రతి ఎకరాకు తెలుగుగంగ నీటిని అందిస్తామని ఎమ్మెల్యే రామకృష్ణ రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం తెలుగు గంగ 4వ బ్రాంచి కాలువను ఆయన పరిశీలించారు. కాలువలో పిచ్చిమెక్కలు పెరిగి పోవడాన్ని గమనించిన ఆయన అక్కడి నుంచే తెలుగుగంగ ఎస్ఈకి ఫోన్ చేశారు. బ్రాంచికాలువ అధ్వానంగా వుందని వెంటనే కాలువలో పిచ్చి మొక్కలు, పూడిక తీస్తే సాగునీరు సజావుగా పారుతుందని చెప్పారు. వెంటనే ఈ పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మో పూరు శ్రీనివాసులు, ఎండివో గుణశేఖర్రెడ్డి. జడ్పీటీసీ రామచంద్రయ్య, టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు కోటేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు రంగి నేని రాజా, డక్కిలి చంద్రారెడ్డి తదితరులు వున్నారు.



# నాడు మాట ఇచ్చారు... నేడు నెరవేర్చారు : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి పండుగనాడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసి ప్రతి ఇంట వెలుగులు నింపారని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టం చేశారు. శుక్రవారం కందుకూరు నియోజకవర్గంలో దీపం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు పురుషులపై ఆధారపడే వాళ్ళని, అలాంటిది డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో తమకాల్ల పై నిలబడి పురుషులపై ఆధారపడకుండా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి దక్కిందన్నారు. రాష్ట్రంలో మహిళా తల్లులు కట్టెల పొయ్యి పై వంటలు వండేవారని, పోయి నుంచి వచ్చే పొగతో మహిళా తల్లులు అనారోగ్య పాలవుతున్నారని గ్రహించిన నారా చంద్రబాబునాయుడు మహిళా తల్లుల కోసం దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చారన్నారు. గత వైసిపి పాలనలో గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచారని ఆరోపించారు. వైసీపీ పాలనలో గ్యాస్ ధరలు పెరగడంతో విధిలేక మహిళలు మళ్లీ కట్టెల పొయ్యే వాడారని, అది గమనించిన నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో ఉచిత గ్యాస్ సిలిండర్‌ను ప్రవేశపెట్టారన్నారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీని నేడు ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయడం మహిళ లకు ఓ వరం లాంటిది అన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి ఉచిత సిలిండర్‌ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అంద జేశారు. కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు, కందుకూరు రూరల్ పార్టీ అధ్యక్షులు, స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.





## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్టీఆర్‌భరోసా పెన్షన్లు 95% నమోదైనట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. మండలం కేఎం.పురం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నారు. ఉదయం 5 గంటల నుంచి సాయంకాలం నాలుగు వరకు దాదాపు 95% పింఛన్లు పంపిణీ చేశారని సర్వర్ సమస్య వల్ల ఇంత ఆలస్యమైందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్ధన్ రాజు, రామచంద్ర రాజు, గణేష్ రాజు, బీగాల రమేష్, ధనంజయరాజు, సోమశేఖర్, ముని కృష్ణయ్య, మునిరాజు, వెంకటేష్ బాలాజీ హేమంత్ రెడ్డి, దామోదరం, కృష్ణాపురం జలాశ అధ్యక్షులు సుబ్బారెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్ వాసుదేవ రెడ్డి, అన్నామలై, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ పాలక మండలి సభ్యునిగా అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం : వైద్యం శాంతారాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణానికి చెందిన వైద్యం శాంతారాంను తిరుపతి తిరుమల దేవస్థానం పాలక మండలి సభ్యునిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం చాలా సంతోషకరమని కుప్పం ఇన్చార్జి, రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం సంతోషం వ్యక్తం చేశారు.కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేఖరుల సమావేశంలో టిడిపి నాయకులు చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, డాక్టర్ సురేష్ బాబు,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్, బి.ఎం.కె రవిచంద్రబాబు,మాజీ సర్పంచ్ ప్రతాప్‌లు వైద్యం శాంతారాంను ఘనంగా గజమాలతో సన్మానించారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పదవని తనకు పార్టీ అధినాయకత్వం కేటాయించడం చాలా సంతోషంగా ఉందని.. తనకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్‌లకు దన్యవాదాలు తెలిపారు. తనకు ధార్మిక సంస్థ అయిన టీటీడీలో సభ్యునిగా సభ్యత్వం రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.




# మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం హెచ్.పీ గ్యాస్ కార్యాలయం వద్ద చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ లను అర్హులైన పేదలందరికీ పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా హామీ మేరకు పేదలైన మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పేడు మండలంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక సంవత్సరానికి 2630 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళా బాంధవుడు నారా చంద్రబాబునాయుడు గతంలో 2004 ముందు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు మహిళలు కొరకు దీపం పథకం తీసుకొచ్చి 34 లక్షలు కుటుంబాల్లో వెలుగు నింపినటువంటి మహిళా పక్షపాతి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్దుల్లో ముందుకు నడిపించే నాయకుడు నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అన్నారు. ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలని తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత కూట మీ ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడుదన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు పున్నారావు. మండల సీనియర్ నాయకులు ధనంజయవలనాయుడు. శివశంకర్ రెడ్డి. మోహన్రావు. నాగరాజు నాయుడు. కృష్ణవేణి. సుబ్రహ్మణ్యం. గుణ యాదవ్. మునయ్య. కేశినేని సుబ్రహ్మణ్యం. రవి నాయుడు. కేకే రమణ. తాహసిల్దార్. ఎంపీడీవో. ఆర్ఐ. వీఆర్వో, మహిళలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతోంది

**ఒకటవ తేదీనే లబ్ధిదారులకు ఫించన్లు పంపిణీ**

**జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డి**

**190 రామాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన**

**మంత్రి, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతోందని, రాష్ట్రానికి పెద్ద దిక్కులా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలు సంతోషంగా ఉండేలా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం 1వ తేదీ పురస్కరించుకొని చిత్తూరు నియోజకవర్గం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 190 రామాపురంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. అవ్వ తాతల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పింఛను సొమ్ములు అందించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం 1వ తేదీ మధ్యాహ్నానికే 90 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. దీపావళి పండుగ సందర్భంగా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తూ.. మహిళలకు దీపావళి పండుగ శుభాకాంక్షలతో ఉచిత సిలిండరు అందించే పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దీపావళి కానుకగా ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ఇన్చార్జిమంత్రి చిత్తూరు నియోజకవర్గం నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నింటిని వంద శాతం అమలు చేస్తామన్నారు. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, మేయర్ ఎస్.అముద, నగర పాలక కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజహసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వసంత్ కుమార్, కాజూరు బాలాజి, 12వ వార్డు మాజీ కార్పొరేటర్ సేటు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సీకాం కాలేజ్ సమీపం, లీలామహల్ జంక్షన్‌లోని మస్టర్ గదుల వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదును శుక్రవారం తెల్లవారుజాము పరిశీలించారు. అనంతరం జీవకోన, సత్యనారాయణపురం కూడలి, అమెరికన్ బార్, చేపల మార్కెట్, పండ్ల వీధి, గాంధీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.)ను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని, రానివారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

నగరంలోని ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అలాగే గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.) వద్ద చెత్తను వాహనాలతో తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి వద్ద చెత్త సేకరణ ఒక క్రమ పద్ధతి నిర్దిష్ట సమయంలో జరిగేలా చూడాలని అన్నారు. నైట్ స్విపింగ్ కూడా రెగ్యులర్‌గా చేయాలని, నగరంలో ఎక్కడా చెత్త కనపడకుండా సిబ్బంది పనిచేయాలని అన్నారు. అలాగే రోడ్లలో ఉన్న గుంతలను



వెంటనే పూడ్చేలా తగు చర్యలు తీసు కోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిఈ మధు కుమార్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.



# అట్టహాసంగా నరక చతుర్ధశి వేడుకలు

**ప్రత్యేక ఆకర్షణగా టపాసుల నరకాసురుని దహనం... పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** టపాకాయల మోత... రంగు రంగుల వెలుగుతో మిరుమిట్లు గొలిపేలా కాంతులు...వేలాది మంది చూస్తుండగా అతి పెద్ద నరకాసురుని ప్రతిమను దగ్ధం చేయడంతో తుమ్మలగుంటలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నరక చతుర్ధశి వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. శ్రీ కల్యాణ వెంకన్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 52 రకాలతో కూడిన లక్ష 72 వేల టపాసులతో తయారు చేసిన నరకారుసుర ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 15 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో తమిళ నాడు రాష్ట్రం శివకాశి నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన టపాకాయలతో రూపు దిద్దుకున్న నరకాసురుని ప్రతిమను నిపుణులైన 7 మంది కార్మికులు, 7 రోజుల పాటు శ్రమించి తయారు చేశారు. ముందుగా పూజలు నిర్వహించిన తర్వాత నరకాసుర ప్రతిమ దహన కార్యక్రమాన్ని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దీపం ముట్టించి ప్రారంభించారు. దాదాపు అర్థ గంటకు పైగా ప్రతిమలోని లక్షలాది టపాసులు వివిధ రకాలైన శబ్దాలు, వింత గొలిపే కాంతులతో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది జనం తరలివచ్చారు.

**చెడుపై మంచి విజయానికి ప్రతీక...** చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆలయం నిర్మించిన నాటి నుంచి ఏటా దీపావళి వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది ప్రత్యేకంగా 15 అడుగుల ఎత్తు, 5 అడుగుల వెడల్పుతో భారీ నరకాసుర ప్రతిమను తయారు చేశామని, అందులో 1.72 లక్షల టపాసులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం :మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీడీపి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా ఇంచార్జి, రాష్ట్ర రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు ఆర్టీసీ బస్టాండులో ఏడు నూతన బస్సులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభు త్వం వ్యవస్థలను, సంస్థ ఆస్తులను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఇది పేదల పక్షాన నిలబడే పార్టీ అని. చంద్రబాబు త్వరలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించేందుకు ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు నూతన బస్సులను ఏర్పాటు చేశామని.. ఇందులో భాగంగా నేడు ఏడు కొత్త బస్సులను ప్రారంభించామన్నారు. ఇచ్చిన హామీలన్నింటిని సీఎం చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ టీడీపి జిల్లా అధ్యక్షుడు సిఆర్.రాజన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా నేడు మహిళలకు దీపం-2 పథకంగా ద్వారా అందజేస్తున్న ఉచిత సిలిండర్‌లను శ్రీకాళహస్తి పట్టణం భారత్ గ్యాస్ ఆఫీసులో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అందజేశారు. ఉచిత సిలిండర్లు పంపిణీ అనంతరం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి 19వ వార్డులో బుజ్జమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి స్వయంగా గ్యాస్ .స్టౌవ్ వెలిగించిన పాలు, టీ పొడి, పంచదార వేసి టీ చేశారు. అక్కడే ఉన్న ప్రజలకు ఎమ్మెల్యే స్వయంగా టీని అందజేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్-6 పథకాలను ప్రవేశపెడుతూ దీపం-2 పథకంగా పేరిట దీపావళి పురస్కరించుకుని ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారని తాము శ్రీకాళహస్తిలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కార్యక్రమంలో పాల్గొని, శ్రీకాళహస్తి మండలం రూరల్ ప్రాంతంలో 24,811 మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రేపు నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహిస్తున్నామని, ఏర్పేడు మండలంలో గ్రీవెన్స్ ప్రోగ్రాంలో పాల్గొని ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా



కార్యాచరణ చేపడతామన్నారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి వెళ్లిన. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 7 పదుల వయసులో నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కృషికి నిదర్శనమే నేడు సూపర్ సిక్స్ పథకాలల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం సంతోషంగా ఉందని నియోజకవర్గం ప్రజలు తరపున ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ దోపిడీ..!




(మొదటిపేజీ తరువాయి)

యజమానులు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అడ్మిషన్ల సమయంలో ఎలాగూ అడ్మిషన్ ఫీజులు, కాశన్ ఫీజులు అంటూ ఏవేవో ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నడ్డి విరిచేయడమే కాకుండా యూనిఫామ్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్ ల పేరుతో ఇష్టారీతిన నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడీ పరాకాష్టకు చేరింది. అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం చేతులు ముడుచుకు కూర్చుంది. ఫలితంగా నాయుడుపేట పట్టణంలోప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకునే పరిస్థితి దాటి చదువుకొనే దుస్థితి దాపురించిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎల్ కే జీ, యూకేజీ చదువులకే లక్షల ఫీజులు..**

నాయుడుపేట పట్టణంలో ఎల్‌కేజీ, యూకేజీ చదువులకే లక్షల రూపాయల వరకు ఫీజుల రూపేనా పిండుకుంటున్నారు. అడ్మిషన్ల టైం లోనే అడ్మిషన్ ఫీజుతో పాటు పూర్తి ఫీజులో సగానికి పైగా చెల్లించాలని పాఠశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. మధ్య మధ్యలో విద్యార్థులకు టాలెంట్ టెస్టులు, సైన్స్ టెస్టులు ఏవేవో పేర్లతో వేలకు వేలు చెల్లించాలని పేరెంట్స్‌కు నోటీసులు పంపిస్తున్నారని కొందరు పేరెంట్స్ ఫిర్యాదు చేస్తున్నారు. పాఠశాలలో రోజువారీ తరగతులను నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన చేయాల్సి ఉండగా వాటి పైన దృష్టి సారించకుండా, యాజమాన్యానికి అదనపు ఆదాయాన్ని విద్యార్థుల నుంచి ఎలా సమకూర్చుకోవాలో పకడ్బందీగా ప్లాన్లు వేసి మరీ ఫీజుల కోసం వేధిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బోర్డుపై ప్రదర్శించని ఫీజుల వివరాలు..**

ప్రతి ప్రైవేట్ స్కూల్‌లో విధిగా ఏయే తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారనేది డిస్ ప్లే చేయాలని ప్రభుత్వం నిబంధనల ఉంది. కానీ, నాయుడుపేట పట్టణంలోఏ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలు తెలిపే బోర్డుల డిస్ ప్లే ను ఏ యాజమాన్యం పట్టించుకోవడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కుతున్న యాజమాన్యాలను అధికారులు కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

**బోధనా సిబ్బందికి అరకొర వేతనాలు..** విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు బోధనా సిబ్బందికి మాత్రం అరకొరగా వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయి. రెండు వేల మందికి పైగా విద్యార్థులు, ఏడు నుంచి 10స్కూల్ బస్సులున్న స్కూల్‌లో టీచర్‌గా పనిచేసే టీచర్‌కు కూడా రూ.6 వేలు నుంచి రూ.8వేలు మాత్రమే చెల్లిస్తుండడం శోచనీయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం స్కూళ్లకు సెలవులు ఇవ్వాల్సి ఉన్నా ఈ నిబంధనను స్కూళ్లు పట్టించుకోవడం లేదు. ఒకవేళ కొన్ని స్కూళ్లు రెండో శనివారాల్లో విద్యార్థులకు సెలవులు ప్రకటించినా టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లకు కూడా సెలవు ఇవ్వకుండా యాజమాన్యాలు అదనపు పని ఒత్తిడితో వేధిస్తున్నాయని టీచర్లు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో లీవ్ కావాలని కోరినా అనుమతించడం లేదని, డ్యూటీకి ఐదు, పది నిమిషాలు ఆలస్యంగా వెళితే ఆరోజు డ్యూటీ చేసినా సాలరీ కట్ చేస్తున్నారని పలువురు టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుంచి సకాలంలో ఫీజులు వసూలు చేసి ఇవ్వాల్సిన బాధ్యత స్కూళ్లో విధులు నిర్వర్తించే టీచర్లపైనే భారం మోపుతున్నారని టీచర్లు చెపుతున్నారు. సకాలంలో ఫీజులు చెల్లించని విద్యార్థులను ఇబ్బందులు పెట్టాలని, విద్యార్థుల ఫీజులు వసూలయ్యేదాకా క్లాస్ రూంలో ఇతర విద్యార్థుల ఎదుట దురుసుగా మాట్లాడి క్లాస్ బయట నిలబెట్టి పనిష్మెంట్ ఇవ్వాలని చెపుతున్నట్లు కొందరు టీచర్లు తెలిపారు.

**ర్యాంకుల కోసం వేధింపులు...** మార్కుల కోసం, ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసిస్తున్నారని విద్యార్థి సంఘాలు కూడా ఆరోపిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు తప్పుడు డాక్యుమెంట్స్ తో అనుమతులు తీసుకొని నడుపుతున్నాయనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. అనుమతులు లేకున్నా అన్ని అనుమతులు ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ దర్జాగా నడిపిస్తున్న స్కూల్స్ కూడా ఉన్నట్లు పలువురు పట్టణంలో గుసగుసలాడుకుంటున్నారు. నాయుడుపేట పట్టణంలో చాలా స్కూళ్లకి నిబంధనల ప్రకారం ప్లే గ్రౌండ్ కూడా లేని స్కూల్స్‌తో పాటు, ఏదైనా అనుకోని సందర్భాల్లో పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగితే విద్యార్థులు సేఫ్‌గా తప్పించుకునే అవకాశాలు లేకుండా ఏర్పాటైన స్కూల్స్ ఉన్నా అధికారులు అనుమతులు ఎలా ఇస్తారని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**నాయుడుపేటలో అధికారుల పర్యవేక్షణ కరువు...**

విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఫీజులని యంత్రణ కమిటీ, పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేయడంలేదు. పరిమితికిమించి ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకున్నా పట్టించుకోవడం లేదు, ఒక్క పాఠశాలకు గుర్తింపు ఉంటే చాలు రెండు మూడు బ్రాంచ్‌లను ఆదే పేరుమీద నడుపుతున్నారు. ఇంత జరుగు తున్నా విద్యాశాఖ అధికారులు కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే డబ్బులకు ఆశపడి వారి వైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు ఉన్నాయి.

**జాలి లేని కసాయి యాజమాన్యాలు...** నాయుడుపేట పట్టణంలో వందలాది ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జాలిలేని కసాయి తనం ప్రదర్శిస్తున్నాయి. జేబులు నింపుకునేందుకు ఎగబడుతున్నాయి .ఆర్థికంగా లేని పేద వారు తమ పిల్లల చదువుల కోసం అప్పులు చేసైనా చదివించడంబాధాకరం. తమ పిల్లల బంగారుభవిష్యతు కోసం భూములు, ఆస్తులుసైతం అమ్ముకునే తల్లిదండ్రులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ప్రతి సంవత్సరం పాఠశాలల యాజమాన్యాలు 15 శాతం నుంచి 50శాతం వరకు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. ప్రతి సంవత్సరం ఫీజులకు తోడు పుస్తకాలు, యూనిఫాం, బెల్ట్, టై, ఐడెంటిటీ కార్డు, స్టేషనరీ సామగ్రి పేరుతో అదనంగా రూ.10వేలకు పైగా గుంజేస్తున్నారు .ఇందులో కూడా అధికంగా లాభాలు వచ్చేలా చూసుకుంటున్నారు. ఇదంతా కూడా వ్యాపారంలో ఒక భాగంగా మారిపోయింది. ఇక కొత్తగా అడ్మిషన్ తీసుకోవాలంటే పాఠశాలను బట్టి రూ.5వేల నుంచి 10వేల వరకు లాగేస్తున్నట్టు తెలుస్తోంది. ఇక మధ్యమధ్యలో వివిధ కల్చరల్ యాక్టివిటీస్, పార్టీల పేరుతో అదనంగాడబ్బులు వసూలు చేస్తున్నాయి .ఇకవీటికి తోడుగా వ్యాన్ ఫీజుల లెక్క వేరే.ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఎవ్వరి పనుల్లో వారు బిజీగా ఉండడంతో పిల్లలను తప్పనిసరిగా స్కూల్ బస్సుల్లోనే పంపిస్తున్నారు. దూరాన్ని బట్టి సంవత్సరానికి రూ.20వేల నుంచి 30వేలకు పైగా వ్యాన్ ఫీజులు వసూలుచేస్తున్నారు. ఇక కార్పొరేట్ స్కూళ్లల్లో పైఫీజులన్నీ మరింత అదనంగా ఉంటాయనిగుర్తించాలి.

**ఫీజులు ఫుల్... సౌకర్యాలు నిల్...**

నాయుడుపేట పట్టణంలో అనేక పాఠశాలల్లో కనీస నిబంధనలుపాటించడం లేదు. ఇరుకు గల్లీల్లో బిల్డింగ్స్ అద్దెకు తీసుకుని చిన్నచిన్న గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. టాయిలెట్స్, తాగునీటి వసతి కల్పించడంలో విఫలమవుతున్నారు. విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణాలు కనీసం కన్పించడం లేదు. ఈ లోపాలకు తోడుఅధిక ఫీజులు, నాణ్యమైన విద్య అందించకపోవడం లాంటి తతంగాలునడుస్తున్నాయి.

**పట్టించుకోని విద్యాశాఖ...** ఇక రకరకాల ఫీజుల పేరుతో చేస్తున్న దోపిడీపై ప్రశ్నించేందుకు ఎవ్వరూ సాహసించడం లేదు. విద్యాశాఖ అధికారులు తూతూ మంత్రంగా నిబంధనలు పాటించాలని పత్రికాప్రకటనలు చేయడమే తప్పా సీరియస్గా పాఠశాలలపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. ఇక ప్రతి సంవత్సరంప్రైవేటు పాఠశాలల నుంచి విద్యా శాఖ అధికారులకు లక్షల్లో మామూళ్లు అందుతున్నాయని, అందుకే ప్రైవేటు పాఠశాలల వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 90 శాతం స్కూళ్లునిబంధనలను పాటించడం లేదు .ఇక పలు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ నాణ్యమైన విద్యను అందించడం లేదనే విమర్శలువ్యక్తమవుతున్నాయి. అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యబోధనకొనసాగిస్తున్నారనే ఆరోపణలువస్తున్నాయి. ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ల విషయంలో పలు నిబంధనలు విధించారు. పాఠశాలల్లోలాభదాయక వ్యాపారాలు చేయొద్దని, పుస్తకాలు, స్టేషనరీ తదితర సమగ్రిని లాభాలకు అమ్ముకోవద్దని తదితర నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనలని కచ్చితంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులుకోరుతున్నారు. అంతేకాక అధిక ఫీజులు వసూలు చేయకుండా ప్రభుత్వమే ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్లు విన్పిస్తున్నాయి. ఏటికేడు ఫీజులు పెంచుతున్నారే తప్ప అదుపులో మాత్రం ఉండడం లేదని, ఇలాగైతే పేద,మధ్య తరగతి వర్గాల ప్రజలు ఏం చేయాలని ప్రశ్నిస్తున్నారు.

# టీటీడీ స్థానికాలయాల్లో ఘనంగా దీపావళి ఆస్థానం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, కోదండరామస్వామివారి ఆలయాల్లో గురువారం దీపావళి సందర్భంగా శాస్త్రోక్తంగా ఆస్థానం నిర్వహించారు. గోవిందరాజస్వామివారి ఆలయంలో గోవిందరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ పుండరికవల్లి అమ్మవారి ఆలయం నుండి సాయంత్రం నూతన వస్త్రాలు, దీపాలు తీసుకువచ్చి బాలాలయంలోని స్వామివారికి సమర్పించారు. అనంతరం దీపావళి ఆస్థానం నిర్వహించారు. కోదండరామస్వామి వారి ఆలయంలో దీపావళి సందర్భంగా గురువారం రాత్రి దీపావళి ఆస్థానం ఘనంగా నిర్వహించారు. దీపావళి సందర్భంగా గురువారం రాత్రి 7 గంటలకు తిరుపతిలోని గోవింద రాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పించారు. అమావాస్యనాడు ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకంసేవ, హనుమంత వాహనసేవను టిటిడి రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవోలు శాంతి, నాగరత్న, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకారానికి తరలిరండి :ఎంపీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి చిత్తూరు అధ్యక్షులుగా భూమన కరుణాకర రెడ్డిని నియమించడం జరిగింది. ఈనెల 3వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షునిగా మనందరి ప్రియతమ నాయకుడు భూమన కరుణాకర రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కె.విజయసాయి రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సలహాదారులు, సజ్జల రామకృష్ణ రెడ్డి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు, బొత్సా సత్యనారాయణ మాజీ మంత్రి అంబటి రాంబాబు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గండికోట శ్రీకాంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం వైఎస్సార్‌సీపీకి అత్యంత ముఖ్యమైంది. జమిలి ఎన్నికల నేపథ్యంలో మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సైన్యాన్ని సమాయత్తం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ ప్రముఖులు విచ్చేయుచున్నారు. కావున కరుణాకరరెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరై మన సత్తా ఏంటో చాటి, ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకోవడం ద్వారా, భవిష్యత్ వైఎస్సార్‌సీపీ దే అని చాటి చెప్పాలని కోరుతున్నాను. తిరుపతి-చిత్తూరు హైవే రహదారిపై (150 అడుగుల బైపాస్ రోడ్) నయారా పెట్రోల్ బంకు పక్కన హోటల్ సదరన్ స్పైస్ సమీపంలో నిర్వహించనున్న కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ సైనికులంతా తరలి రావాలని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాను. కావున పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు, యువత, మహిళా విభాగం నాయకులు తప్పక కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరుతున్నాం. కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు చేయబడ్డాయి.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**డక్కిలి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుణ్యం కట్టు కొన్నారు.... వృద్ధాప్య పింఛను రూ.4వేలు పెంచి వ్వడంతో తమను ఇప్పుడు కొడుకు కోడళ్ళు మంచిగా చూసుకొంటున్నారంటూ వృద్ధులు తమ ఆనందాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో పంచు కొన్నారు. ఈ సంఘటన డక్కిలి మండలం శ్రీపురం గ్రామ దళిత వాడలో శుక్రవారం చోటు చేసుకొంది. తెల్లవారక ముందే తలుపు తట్టే శబ్దం వినిపించడంతో ఆ ఇంటిలోని వారంతా ఎవరబ్బా ఇంత తెల్లవారు జామున తలుపు తడుతున్నారంటూ కళ్ళు పులము కొంటూ తలుపు తీశారు. ఎదురుగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను చూసి ఆ కుటుంబం మొత్తం అవాక్కయింది. ఒక్కసారిగా వారంతా తేరు కొన్నాక వారి ఆనందానికి అవదలు లేవు. పక్కనే మంచంపై లేవలేని స్థితిలో జీవశవంలా పడివున్న మహిళ వద్దకు మెల్లగా చేరుకొన్న ఎమ్మెల్యే ఆ మహిళ యోగ క్షేమలు తెలుకొ న్నారు. తనను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పంపారు. ఇవిగో రూ.4వేలు పింఛను సొమ్ము అంటూ అందచేయడంతో ఆ కుటుంబం పట్టలేని ఆనందం తో ఉబ్బితబ్బిబైంది. ఎమ్మెల్యే రామకృష్ణ అక్కడి నుంచి నడుచు కొంటూ రచ్చబండ వద్దకు చేరుకొన్నారు. అక్కడున్న లక్ష్మిమ్మ, రమణమ్మ అనే ఇద్దరు వృద్ధులకు రూ.4 వేలు పింఛను అందచేశారు. అంతే కాదు వారిరువుని తన పక్కన కూర్చోబెట్టుకొని వారి యేగక్షేమా లుపై ఆరా తీశారు. తనకు ఇద్దరు కుమారులని రూ.2 వేలు పింఛను వచ్చేటప్పుడు కొడుకు, కోడలు పెద్దగా పట్టించుకొనే వారు కాదని ఇప్పుడు సీఎం చంద్రబాబు వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం పింఛను రూ.4వేలు చేసి ఇవ్వడంతో కోడుకు కోడలు తనను బాగా చూసు కొంటున్నారని అంతే కాదు ఆరు నెలలు ఒక కోడుకు వద్ద మరో ఆరు నెలలు ఇంకో కొడు వద్ద ఉంటున్నా ఇద్దరు కోడుకులు బాగానే చూస్తున్నారని లక్ష్మిమ్మ చెప్పడంతో ఎమ్మెల్యేతో సహ అందరూ అక్కడ నవ్వులు పూయించారు. అంతకుముందు ఎమ్మెల్యే రామకృష్ణ పలుగోడు దళిత వాడలో జరిగిన పింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశ్ ఐక్యతకు సమగ్ర అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనని బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం తపాల కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ ప్రధాని 597 అడుగుల విగ్రహాన్ని గుజరాత్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి ప్రసాద్, సుధాకర్, రామకృష్ణ, వెంకటరత్నం, వాసు, లక్ష్మయ్య, రాజశేఖర్ రెడ్డి, చంగల్ రాయలు పాల్గొన్నారు.



## గెస్ట్ ఫాకల్టీ అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ లిస్ట్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈఎంఆర్ఎస్ కొడవలూరు, ఓజిలి, బి.ఎన్.కండ్రిగలో తెలుగు, హిందీ, ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్ట్స్ నందు గెస్ట్ ఫాకల్టీగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల యొక్క తాత్కాలిక మెరిట్ లిస్ట్ కార్యాలయం నెల్లూరు నందు నోటీసు బోర్డు లో మరియు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, తిరుపతి వారి కార్యాలయంలో ప్రదర్శించడం జరిగింది. కావున వీటిపై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తేదీ 4.11.2024లోపుగా కార్యాలయము నందు గాని, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయం, తిరుపతి నందు కానీ మీ యొక్క అభ్యంతరములు తెలియజేయగలరని ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ, నెల్లూరు పిబికె పరిమళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం స్ఫూర్తిదాయకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తెలుగు ప్రజల ఐక్యత కోసం, అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటముని, మనీ రాయల్, బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుమలయ్య, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, వాసు, శ్రీనివాసులు, చెన్నూరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో దీపావళి సందర్భంగా గురువారం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం ఆలయం వద్ద దీపావళి ఆస్థానం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను తిరుచి వాహనపై సర్వాంగసుందరంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ వీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ బాబు ప్రధాన అర్చకులు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తీశ్వరుడు సేవలో రష్యన్ దేశస్తులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు రష్యాకి చెందిన పది మంది విదేశీ భక్తులు శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసి 750 రాహు కేతు పూజ చేయించుకున్నారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.



## గో పూజలో కిషన్ చంద్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కోనంగిపల్లిలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్‌చంద్ గోపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జల్లికట్టు కార్యక్రమాన్ని చేపట్టారు. గోవులను అందంగా తీర్చిదిద్దారు. గోవుల కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్క పట్టీలను కట్టారు. గ్రామం మధ్యలో ఆల్లేను ఏర్పాటు చేశారు. కోడె గిత్తలను జనం పైకి వదిలారు. గ్రామములో జల్లికట్టును వీక్షించడానికి జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గిత్తలను నిలువురించే ప్రయత్నంలో కొంతమంది యువకులు కోడె గిత్తల కింద పడి స్వల్పంగా గాయపడ్డారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శివాలయాలు శుక్రవారం దీపావళి నోములు నోచుకోవడానికి భక్తులు పెద్దసంఖ్యలో పట్టణ పరిసర ప్రాంతాల నుండి వచ్చారు. పుంగనూరు పట్టణంలోని కోనేటి వద్ద వెలిసిన అన్నపూర్ణాంబ దేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, సోమేశ్వరాలయం, పాత బస్టాండ్ శివాలయంలో అర్చక స్వాములు భక్తులకు నోముల పండుగ వ్రతవిశిష్టత తెలుపుతూ నోములు నోయించారు.



## పింఛన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే

**ఓజిలి, మేజర్‌న్యూస్:** 2014లో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు టీడీపీ అధికారాన్ని చేపట్టిన వెంటనే 200 రూపాయల నుంచి 2వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని, రెండువేల నుంచి నాలుగు వేల రూపాయలు పింఛన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే ఘనత చెందుతుందని, అధికారులు, నాయకులు సమష్టిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను అందిస్తున్నాని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ అన్నారు. ఓజిలి గ్రామం లో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు. అవ్వాతాతలను పలకరించుకుంటూ అధికారులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. వృద్ధులను ఆదుకోవాలనే సంకల్పంతో 200 నుంచి ఏకంగా పదిరెట్లు పెంచి ప్రతి ఇంట్లో పెద్ద కుమారుడై చంద్రబాబు నిలిచారన్నారు. కానీ 2019 ఎన్నికల ప్రచారం సీఎం జగన్‌రెడ్డి 3వేలుకు పెంచుతానని హామీఇచ్చి అధికారంలోకి రాగానే విడతల వారి పద్ధతిని అవలంభించడం సిగ్గు చేటన్నారు. మారుమూల పల్లెలో కూడా టీడీపీ హయాంలో తారు, సిమెంటు రోడ్లు వేశారని గుర్తుచేశారు. అప్పుడు వేసిన రోడ్లే తప్పా ఏ ఒక్కరోడ్డు వైసీపీ ప్రభుత్వంలో వేయలేదన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఒకటో తారీకున అవ్వాతాతల ఇళ్ళ ముందు తెల్లవారకముందు పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు ముమ్మడి .సుధాకర్, అట్ల మల్లికార్జున్, షేక్ రఫీ, అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘంటసాలకు పాలాభిషేకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**

తన మధుర గానాలతో ఘంటసాల మన మధ్య వారి పాటల రూపంలో ఉన్నారని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి తెలిపారు. ప్రతినెల ఒకటో తేదీన ఘంటసాలకు పాలాభిషేకం చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శుక్రవారం రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మధుర గాయకులు ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని చెన్నూరు సుబ్రహ్మణ్యంకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, వేంకటాచలం, టీచర్ తిరుమలయ్య, టీ.సుబ్రమణ్యం రెడ్డి, వాసు, పురోహితుడు సురేష్ స్వామి పాల్గొన్నారు.



## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి : డిఆర్ఓ

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రైల్వే శాఖపై ఆన్ ది స్పాట్ స్టడి టూర్ నిమిత్తం రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేయనున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని డిఆర్ఓ నరసింహులు పేర్కొన్నారు. రైల్వే శాఖ పై స్టడి టూర్ నిమిత్తం ఈ నెల 3 వ తేది తిరుపతి జిల్లాకు చేరుకుంటున్న ఎం.పి రమేష్ సారథ్యంలో వస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందానికి ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం ఉండరాదని డిఆర్ఓ నరసింహులు అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని విసి హాల్ నందు సదరు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటనకు సంబంధించిన సమన్వయ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించి వారు మాట్లాడుతూ రైల్వే శాఖ పై ఆన్ ది స్పాట్ స్టడి టూర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎంపీల బృందం దురంతో ఎక్స్ప్రెస్ లో ఆదివారం సాయంత్రం 4.40 గం.లకు ఈ నెల 3 వ తేదిన రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకుని రాత్రి తిరుపతి తాజ్ హోటల్ నందు బస చేయనున్నారని తెలిపారు. 4వ తేదిన ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వేస్ జీఎంతో తాజ్ హోటల్ నందు సమావేశమై ప్రజలకు రైల్వే స్టేషన్ల నందు మెరుగైన సదుపాయాల కల్పనపై చర్చించి, మధ్యాహ్నం 3 గం.లకు తిరుపతి రైల్వే స్టేషన్ చేరుకుని రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై ఆన్ ది స్పాట్ విజిట్ చేసి సందర్శించి స్టేషన్ డైరెక్టర్ తదితర అధికారులతో సమీక్షించి రాత్రి 7.45 గంలకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం కానున్నారని, ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వం లేకుండా పగడ్బంధీగా ఉండాలని డి.ఆర్. ఓ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ తిరుపతి రామ్మోహన్, డిఎంహెచ్ఓ శ్రీహరి, సూపరింటెండెంట్ రుయా ఆసుపత్రి రవి ప్రభు, డిసిహెచ్ఎస్ ఆనందమూర్తి ప్రోటోకాల్ తహసీల్దార్ కుప్పయ్య, రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలిసిన వేలూరు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్‌శ్రీ దంపతులు పార్థసారధిని పెళ్లకూరు మండల శిరశనంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి సూళ్లూరుపేట లోని ఎమ్మెల్యే విజయ్ శ్రీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు. అదేవిదంగా అను నిత్యం ఎమ్మెల్యే విజయ్ శ్రీతో పాటు ఉంటూ,ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పోరాడుతున్న పార్థసారధికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో కూడ వివిధ హెూదాల్లో మంచి పదవులు చేపట్టాలని కోరారు.



## ప్రెస్‌క్లబ్ సభ్యత్వం ప్రారంభించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు, స్వయంగా శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ సభ్యత్వ రసీదులు విలేకరులకు అందజేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి హరీష్ రాయల్ సభ్యత్వాన్ని కొనసాగించారు. ఇప్పటివరకు 76 మంది విలేకరులు ఇప్పటికే సభ్యత్వం తీసుకోగా మరికొంతమంది సభ్యత్వం తీసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు విసి వెంకటయ్య. పిఆర్‌ఓ ఈశ్వర్. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు. తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట పట్టణం లోని తెలుగుదేశం బిజెపి కూటమి పార్టీ నాయకు లు కార్యకర్తలు దీపం-2 అనే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు అభ్యున్నతి కొరకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం నేడు ఆడపడుచుల కల నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట తాసిల్దార్ శ్యామ్ ప్రసాద్, రేణిగుంట టిడిపి పట్నం అధ్యక్షుడు మహబూబ్ బాషా, మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కన్న తండ్రిని కడతేర్చిన కొడుకు

**వాకాడు, మేజర్‌న్యూస్:** కన్న తండ్రిని కడతేర్చిన కొడుకు ఉదంతమిది. వివరాల్లో కెళితే వాకాడు మండలం పులింజేరి వారి పాలెం గ్రామంలోని గురువారం రాత్రి తండ్రి చిన్న సుబ్బరామయ్య ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో కుమారుడు తుపాకుల రమేష్ తలమీద కర్రతో దాడి చేయదంతో రక్త గాయాలతో ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ సుబ్బరామయ్య మృతి చెందాడు. దీంతో గిరిజన కుటుంబం కన్నీరు మున్నీరయింది. వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బస్సు సౌకర్యం కల్పించండి మంత్రికి విన్నపం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని నరహరి పేట ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయవలసిందిగా ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఢిల్లీ బాయ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యే జగన్మోహన్ ను కోరారు. ఈ పాఠశాల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సాయంత్రం 6 గంటలకు వస్తుందని సాయంత్రం నాలుగు గంటలకు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని వారు విన్నవించగా స్పందించిన మంత్రి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ కు ఆదేశించారు .మంత్రికి స్కూల్ కమిటీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిని కలిసిన కిలివేటి కామిరెడ్డి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్ :** తిరుపతి పార్లమెంట్ ఎంపి మద్దిల గురుమూర్తిని సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి 'తిరుపతి లోని ఎంపి 'నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి నేతి మిఠాయిలు తినిపిస్తూ హృదయ పూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు.అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో తుతూ మంత్రంగా అములు అవుతున్న సూపర్ సిక్స్ పధకాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో గట్టి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎంపిపి అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



# అమరయ్య నాయుడు సేవాగుణం అభినందనీయం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ గూడూరు పట్టణ కార్యదర్శి పేపళ్ల అమరయ్య నాయుడుసేవాగుణం అభినందనీయమైనదని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారంఅమరయ్య నాయుడు జన్మదినం సందర్భంగా గూడూరు పట్టణం వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఓం శ్రీ సాయి రాం చారిట బుల్ వికలాంగుల వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి కేక్ కటింగ్ చేసి అమరయ్య నాయుడుకు తినిపించారు. శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. పట్టణ తెలుగు దేశం పార్టీ నాయకులు సోమిశెట్టి చెంచురామయ్య,ఆరికట్ల మస్తాన్ నాయుడు తదితరులు మాట్లాడుతూ అమరయ్య నాయుడు ప్రజాసేవ పై మక్కువతో రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే తన సేవలతో మంచి గుర్తింపును తెచ్చుకున్నారని అన్నారు. స్నేహ భావంతో కూడిన వ్యక్తిత్వంతో అమరయ్య అందరి అభిమానం చురగొంటున్నాడని కొనియాడారు. భవిష్యత్తులో అమరయ్య నాయుడు రాజకీయ ఉన్నతితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గూడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిశెట్టి చెంచురామయ్య, ఆరికట్ల మస్తాన్ నాయుడులతో పాటు బయ్యా మోహన్ రావు, సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, పచ్చ శ్రీనివాసులు, పులిమి శివకుమార్, రాంబాబు,ఆర్ ఎస్ కే సద్దాంహుస్సేన్, యశ్వంత్, మోహన్ చౌదరి, సందీప్, సునీల్,గుండాల ఓప్రకాష, వల్లం కొండ సతీష్ కుమార్,వల్లంకొండ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరాశ్రయులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నగరం లోని స్థానిక గంగనపల్లి వద్ద గల నిరాశ్రయుల వసతి భవనం లో గల 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయడం జరిగింది. సపోర్ట్ సంస్థ అధ్యక్షులు వసతి గృహ నిర్వాహకులు జోసెఫ్ రాజు మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్ అర్హులైన నిరాశ్రయులకు అందజేయటం చాలా అభినందనీయమన్నారు. ఈ పెన్షన్ దారులకు ఆర్థిక అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కుమ్మర నత్తం పంచాయతీ కొండసముద్రం గ్రామంలో శుక్రవారం ఉదయం నుండి సచివాలయ సిబ్బంది పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శుభారం డిగ్రీ కళాశాలకు జిమ్ పరికరాలు వితరణ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో శుభారం డిగ్రీ కళాశాలకు జిమ్ పరికరాలను ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కె.సుబ్రహ్మణ్యం శుక్రవారం అందజేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ వై.రాజశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్తులు చదువుతో పాటు వ్యాయామం చేయడం వల్ల వారి మానసిక స్థితి బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు వైస్ప్రిన్సిపాల్, సిబ్బంది అనిల్ కుమార్, రామ్ కుమార్, బాలాజీ పాల్గొన్నారు.



## దీపం పథకం ప్రారంభం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో శుక్రవారం టిడిపి నాయకులు అధికారులు దీపం పథకాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో పథకాల హామీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదీపం 2 పథకాన్ని పుంగనూరు పట్టణంలో ప్రారంభించారు. సయ్యద్ సుహేల్ బాషా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ పథకమును అమలు చేసినటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన పథకాలహామీలన్నీ కూటమి ప్రభుత్వం సంవత్సరంలోపే రాష్ట్ర ప్రజలకు అందిస్తుందన్నారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటినుండి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు మన పుంగనూరు పట్టణంలో 31000 గ్యాస్ కనెక్షన్ల లబ్ధిదారులకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను కోటం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాము మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి టిడిపి నాయకులు రెడ్డి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,అబ్బాస్, శ్రీనివాసులు, చంద్రా, షామీర్, నౌషాద్, ఇమ్రాన్, అస్లాం, అన్ను, పర్వేజ్, చాందు, నాయుమ్, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రేషన్లో కందిపప్పు, పంచదార, జొన్నలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రేషన్ కార్డ్ దారులందరికీ నవంబరు నుంచి ఉచిత బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు, జొన్నలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే అన్ని పాయింట్లకు సరిపడా సరుకులు రవాణా చేసేలా పౌరసర ఫరాలశాఖ చర్యలు తీసుకుంది. నవంబరు1 నుంచి రేషన్ కార్డు దారులందరికీ రేషన్ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నారు.కిలో కందిపప్పు రూ. 67కు, అరకిలో పంచదార రూ. 17కు అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

# ఆర్టీసీ కార్తీకమాస ప్రత్యేక దర్శన ప్యాకేజీ :డిపో మేనేజర్

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీవారి భక్తుల సౌకర్యార్థం 4వ తేదీ సోమవారం ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి డిపో నుంచి సరికొత్త అల్ట్రా డీలక్స్ సర్వీసును తిరుపతి జిల్లాలోని ప్రసిద్ధ ఆలయాల సందర్శనకు ఒకరోజు ప్యాకేజీ ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ టి.బాలాజీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ బస్సు(సర్వీస్ నెంబర్ 57000) ఏడు కొండల బస్టాండు నందు ఉదయం 6 గంటలకు బయలుదేరి శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, తొండవాడ శ్రీ అగస్టేశ్వర స్వామి ఆలయం, అప్పలాయగుంట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, నారాయణవనం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం, కైలాస నాధకోన శివాలయం, నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి ఆలయం సందర్శనానంతరం సురుటుపల్లిలోని శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయానికి మధ్యాహ్నం 1 గంటకు చేరుకుంటుందని,అక్కడ దర్శనానంతరం అక్కడి నుంచి బయలుదేరి నేరుగా తిరుపతి ఏడుకొండల బస్సు స్టేషన్‌కు చేరుకుంటుందని అన్నారు. ఈ బస్సులో చార్జి పెద్దలకు 400 రూపాయలు, పిల్లలకు 250 రూపాయలుగా నిర్ణయించామని ఆయన వివరించారు. ఈ కార్తీకమాసంలో ప్రజలు అలాగే భక్తుల ప్రత్యేక టూర్ ప్యాకేజీ సర్వీసుకు వచ్చే ఆదరణ దృష్ట్యా మాసాంతం ప్రతి సోమవారం నడపడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# దీపావళి కానుకగా జిల్లాలో దీపం పథకం-2



**తడ, మేజర్‌న్యూస్:** మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలులో భాగంగా నేడు అర్హులైన తెల్ల రేషన్ కార్డు దారులందరికీ దీపావళి కానుకగా దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లను ఉచితంగా అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి నేడు శ్రీకారం చుట్టి అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇది ప్రజా సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను సమపాళ్లలో అమలు చేస్తున్న ప్రభుత్వం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మరియు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సంయుక్తంగా పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 1న నేడు రాష్ట్ర వ్యాప్తంగా దీపం -2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం నుండి ప్రారంభించగా తడ మండలం రామాపురం గ్రామం నుండి సూళ్లూరుపేట నియోజక వర్గ కార్యక్రమంలో దీపం -2 ఉచిత గ్యాస్ పంపిణీ పండుగ వాతావరణంలో నిర్వహించగా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నేడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని పండుగ వాతావరణంలో దీపం -2 పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ అమలులో భాగంగా ప్రధాన అంశం ఉచిత గ్యాస్ పంపిణీకి నేడు శ్రీకారం చుట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చేసిన తొలి 5 సంతకాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షన్ల పెంపుదల, మెగా డీఎస్సీ ఫైలు పై సంతకం, స్కిల్ సెన్సస్ సర్వే, దీపం పథకం అమలు ఫైళ్లపై సంతకం చేశారని గుర్తు చేశారు. ఈ నెల డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల కానున్నదని, స్కిల్ సెన్సస్ సర్వే ప్రారంభమైందని ఇందులో ఇంటింటికి సిబ్బంది వెళ్లి యువతకు సంబంధించిన విద్యార్హతలు వారి నైపుణ్య వివరాలు సేకరించి వారికి ఉపాధి కల్పన దిశలో వారికి దగ్గర్లోని పరిశ్రమల అవసరాల దృష్ట్యా శిక్షణ ఇచ్చి అనుసంధానం చేసి ఉపాధి కల్పించే దిశలో చర్యలు జరుగుతున్నాయని, పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం 6 గంటలకే సచివాలయ సిబ్బంది వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. గతంలో దీపం పథకం 2014-19 సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దీపం-2 పథకం అమలు ద్వారా బిపిఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగిన వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లను అందిస్తోందన్నారు. మన జిల్లాలో 600307 కార్డులు ఉన్నాయని, యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ ఉన్న ప్రతి ఒక్క వినియోగదారుడు ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకానికి అర్హులని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా దీపం-2 పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం పేద ప్రజలకు అందించనున్నదని, ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకొనే లబ్ధి దారులకు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాలకు 48 గంటల్లో జమకానున్నదన్నారు. ఈ పథకం కింద 2024-25 సంబంధించి మొదటి ఉచిత గ్యాస్ పొందేందుకు మార్చి 31, 2025 వరకు లబ్ధిదారులు నమోదు చేసుకోవచ్చని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండవది వచ్చే ఏడాది ఏప్రిల్ నుండి జూలై లోపు బుకింగ్ చేసుకోవాలని, మూడవది ఆగస్టు1 నుండి నవంబర్ 31లోపు పొందాలని, వెరసి మొత్తం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తోందని అన్నారు. ఎమ్మెల్యే తన నియోజక వర్గంలోని సమస్యలపై నిరంతరం పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సమస్యలపై కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో అందుబాటులో ఉన్న ఇసుకను వారి సొంత ఇంటి పనుల నిమిత్తం వాడుకొనడానికి ఎద్దుల బండి, ట్రాక్టర్లతో తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి ప్రజలను ఎలాంటి ఇబ్బంది పెట్టరాదని సూచించారు. గ్రామ పంచాయతీలో 350 ఇళ్ళ నిర్మాణాలు ఎలాంటి అభివృద్ధి లేకుండా ఉన్న వాటిని ఎంపీడీవో పరిశీలించి వాటి మెరుగుదలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, సిసి రోడ్లు అవసరాలను తెలిపినచో వాటిని మంజూరు చేస్తామని, స్మశానవాటికకు లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. పూడిరాయి దరువు పులికాట్ ముఖద్వారం వద్ద పూడికతీత కార్యక్రమం సాగర మాల పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయని, త్వరలోనే చర్యలు చేపడతామని, ఆంధ్ర బార్డర్ వద్ద ముఖ ద్వారం ఆర్చ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామాలలో ఆర్వో ప్లాంట్, బార్డర్ పాఠశాలల్లో తమిళ టీచర్ల ఏర్పాటు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు, పాఠశాలకు సమీపాన ఉన్న 40 సెంట్లు స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో సూపర్ సిక్స్ అమలులో భాగంగా దీపం 2 పథకం ప్రభుత్వం అమలు చేస్తోందని సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు మహిళలకు తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి అందిస్తూ, పేదలకు అండగా ఉంటూ సంక్షేమం మరియు అభివృద్ధి రెండు సమపాళ్లలో అమలు చేస్తోందన్నారు. తన నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 12 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఒక్కొక్క మండలానికి రెండు కోట్లు చొప్పున కేటాయించబడ్డాయని, రామపురం గ్రామ పంచాయితీలో అభివృద్ధి పనులకు 11లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. తడ మండలంలో 956 మంది దీపం-2 పథకానికి అర్హులని వివరించారు. అనంతరం దీపం- 2 పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ కలెక్టర్ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో కలిసి అందజేశారు. లబ్ధిదారుల గృహానికి వెళ్లి వారికి గ్యాస్ అందించి ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూళ్లూరుపేట కిరణ్మయి, తాసిల్దార్ శరత్ కుమార్ శరత్ కుమార్, ఎంపిడిఓ విజయ్ కుమార్ రామాపురం మండలం సర్పంచ్ కేటి శ్రీను, ప్రజా ప్రతినిధులు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

**రూ.5లక్షలు విలువ చేసే 46 కిలోల గంజాయి, 3 సెల్ ఫోన్లు స్వాధీనం**

**సీఐ పి.మురళీకృష్ణ, ఎస్సై కె.కొండప్ప నాయుడు**

**తడ, మేజర్‌న్యూస్:** ఆంధ్ర నుండి తమిళనాడుకు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న అంతర్రాష్ట్ర తమిళనాడు ముఠాను సూళ్లూరుపేట సిఐ పి.మురళీకృష్ణ, తడ ఎస్సై కె కొండప్ప నాయుడు, పోలీసులు వారి వద్ద నుండి ఐదు లక్షల రూపాయిలు విలువ చేసే 46 కిలోల గంజాయిని, 3 సెల్‌ఫోన్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ ఐన వారిలో తమిళనాడుకు చెందిన ఎస్ రాజరాజన్ అలియాస్ సంతోష్, ఎస్ తమిళ్ మణి,పి రమేష్ ఎస్.సారధిలు వున్నారు. సీఐ మురళి కృష్ణ మురళి మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అదేశాల మేరకు, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కె.రవి మనోహరాచారి సూచనల మేరకు నాయుడు పేట డీస్పీ జి.చెంచుబాబు పర్యవేక్షణలో సీఐ పి.మురళి కృష్ణ, తడ ఎస్సై కె.కొండప నాయుడు కి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బంది సహకారంతో తడ రైల్వే స్టేషన్ దగ్గర గల పార్కింగ్ ప్లేస్ వద్ద వివిద రకాల బ్యాగులలో గంజాయిని చెన్నై కి తీసుకుపోవడానికి సిద్ధంగా వున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించి, వారి వద్ద నుంచి సుమారు 5 లక్షల విలువ గల 46 కేజీల గంజాయిని, 3 సెల్ ఫోన్‌లను స్వాదీన పరుచుకోని కేసునమోదు చేసి కోర్టులో హాజరపరిచగా జడ్జి వీరికి రిమాండ్ విధించినట్లు తెలిపారు.




# మహిళల పక్షపాతి కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళల పక్షపాతి ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని, సూపర్ 6 అమలలో భాగంగానే దీపావళి కానుకగా మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, మహిళలందరూ దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. సూపర్ 6హామీల అమలులో భాగంగా ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీపం పథకం-2ను శుక్రవారం బైరాగిపట్టెడలోని మహాత్మాగాంధీ హైస్కూల్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై శాప్ ఛైర్మన్ రవి నాయుడు, ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ డైరక్టర్ వూకా విజయ్ కుమార్, టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తో కలసి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపం2.0 పథకాన్ని దీపావళి కానుకుగా మహిళలకు అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌లు నెరవేరుస్తు న్నారని తెలిపారు. గతంలోనే చంద్రబాబునాయుడు దీపం పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు మహిళల సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల కూడా త్వరలోనే నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి నియోజక వర్గంలో 1,14,900 ఎల్‌పీజి కనెక్షన్స్ ఉంటే అందులో 49 వేల మందికి దీపం 2.0 వర్తిస్తుందని చెప్పారు. దీని కోసం సంవత్సరానికి 17 కోట్ల చొప్పున ఐదేళ్ళలో 86కోట్లు ప్రభుత్వం వ్యయం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీధర్ వర్మ, పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, కార్పొరేటర్ అన్నా సంధ్య, నైనార్ మహేష్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, బీజి కృష్ణ యాదవ్, పాటకం వెంకటేష్, ఆనందబాబు యాదవ్, శ్రీనివాసలు, కొట్టే హేమంత్ రాయల్, అన్నా రామకృష్ణ, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రమేష్, బలరామ్, వెంకటేష్, శ్రావణ్, పవన్, నైనార్ శ్రీనివాస్, ఆనంద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, చంద్రశేఖర్, తేజ, వాట్ అధ్యక్షుడు సుబ్బయ్య, రవి, రాము, అశోక్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

చంద్రగిరి నియోజకవర్గం :
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

వెంకటగిరి నియోజకవర్గం :
1. బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116